క్లుప్తంగా

ఏబీవీపీ జిల్లా కన్వీనర్‌గా మాణిక్యరాజు

వైవీయూ: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జిల్లా కన్వీనర్‌గా మాణిక్యరాజు నియమితులయ్యారు. తిరుపతిలో ఈనెల 23 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించిన ప్రాంత అభ్యాసకవర్గ్‌లో ఈయన్ను జిల్లా కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. కాగా ఈయన గతంలో భాగ్ కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, కడప నగర కార్యదర్శిగా పనిచేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కందుల చంద్ర ఓబుల్‌రెడ్డిని సన్మానిస్తున్న పూర్వపు అధ్యాపకులు, విద్యార్థులు

కడప ఎడ్యుకేషన్: కేఎస్‌ఆర్‌ఎం ఇంజనీరింగ్ కళాశాల చరిత్ర ఉన్న విద్యాసంస్థ అని, ఇక్కడ విద్యనభ్యసించిన ఎందరో ఈ రోజు ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని ప్రముఖ వ్యక్తులు పేర్కొన్నారు. 1995–99 బ్యాచ్ వారు శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒకప్పుడు కేఎస్‌ఆర్ ఎంలో పనిచేసిన వైవీయూ ప్రిన్సిపాల్ జయచంద్రారెడ్డి, నూజివీడు ట్రిబుల్‌ఐటి డైరెక్టర్ జయరామిరెడ్డి, ఎస్కే యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ రామక్రిష్ణారెడ్డి, ఢిల్లీ ఎస్‌బిఏ వరప్రసాద్, గుంటూరు వివిఐటి కళాశాల డీన్ అండ్ ప్రొఫెసర్ కుమారస్వామి, హైదరాబాదు పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మయ్యలు పాల్గొన్నారు. అనంతరం సిటిఎస్ సీనియర్ మేనేజర్ రవిశేఖర్, సియాండ టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధి చంద్రశేఖర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేఎస్‌ఆర్‌ఎం మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, ప్రిన్సిపాల్ వీఎస్ఎస్‌మూర్తి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణాంక దినోత్సవం

వైవీయూ: కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో శనివారం జాతీయ గణాంక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో దత్తాంశం ప్రాధాన్యత ప్రతి రంగంలో పెరిగిందన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకట్రావ్ మాట్లాడుతూ విధానాల రూపకల్పనలో దత్తాంశం ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్, డా. ఎస్. సుందరం, సత్యనారాయణ, సుబ్బిరెడ్డి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ తప్పనిసరి

కడప అగ్రికల్చర్: ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికీ పదవీ విరమణ అనేది తప్పని సరి అని, కాకపోతే ఉద్యోగం చేసినంతకాలం ఎంతమేర ప్రజలకు సేవ చేశామనేది ముఖ్యమని జాయింట్ కలెక్టర్ గణేష్ అన్నారు. కడప జిల్లా ఉద్యానశాఖ అధికారిగా పని చేసిన మైఖేల్‌రాజీవ్ శనివారం పదవీ విరమణ చెందారు. ఆయన పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని కడపలోని జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు జేసీ గణేష్, రిటైర్డ్ అడిషినల్ ప్రిన్సిపల్ సెక్రటరీ చల్లప్ప, రిటైర్డ్ హార్టికల్చర్ జేడీ లక్ష్మిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అయితా నాగేశ్వరరావు, జెడ్పీ సీఈఓ సుధాకర్‌రెడ్డి, డీసీఓ సుభాషిని, డీఎం ఆగ్రోస్ విజయ్‌కుమార్, డ్వామా పీడీ యధుభూషన్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ పీఎం పరిమళజ్యోతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ గణేష్ మాట్లాడుతూ మైఖేల్ రాజీవ్ మండల ఉద్యానశాఖ అధికారి నుంచి అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ జిల్లా ఉద్యానశాఖ అధికారి స్థాయికి వచ్చారన్నారు. ఈయన 33 ఏళ్ల సర్వీసులో రైతులకు ఎన్నో సేవలందించారని కొనియాడారు. ఇతర అతిథులు మాట్లాడుతూ అంకిత భావంతో మైఖేల్ రాజీవ్ విధులు నిర్వర్తించారని కొనియాడారు. అనంతరం మైఖేల్‌రాజీవ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డీహెచ్‌ఓ నాగరాజు, తిరుపతి డీహెచ్‌ఓ దశరథరామిరెడ్డితోపాటు జిల్లాకు చెందిన పలువురు అధికారులతోపాటు వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు పాల్గొన్నారు.



మైఖేల్‌రాజీవ్ దంపతులను సన్మానిస్తున్న జేసీ గణేష్

ఘన సన్మానం

కడప ఎడ్యుకేషన్: మండల విద్యాశాఖ అధికారిగా కడపలో ఎనిమిదేళ్లుగా పనిచేసి పదవీ విరమణ చేసిన పాలెం నారాయణను శనివారం ఎంఈఓ–2 ఇర్షాద్ అహ్మద్, మండల వనరుల కేంద్ర సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పాలెం నారాయణ మాట్లాడుతూ మీరు నాకు అందించిన సహాయ సహకారాలను ఎన్నటికీ మరువలేనని అన్నారు. అనంతరం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 ఇర్షాద్ అహ్మద్, సీఆర్‌పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెసేంజర్ తదితరులు పాల్గొన్నారు.



కడప ఎంఈఓ పాలెం నారాయణను సన్మానిస్తున్న ఎంఈఓ–2, ఎమ్మార్సీ సిబ్బంది

ఘనంగా పూజలు



విశేష అలంకారంలో శ్రీ కాలభైరవ స్వామి

కడప కల్చరల్ : కడప నగర సమీపంలోని మగ్దూమ్ సాహెబ్ కొట్టాల గ్రామంలో గల శ్రీ ఇష్టకామ్యార్థ కాలభైరవస్వామి మందిరంలో శనివారం కాలాష్టమి సందర్భంగా విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయ పూజల్లో భాగంగా గుమ్మడికాయను స్వామికి సమర్పించి వాటిపై దీపాలను వెలిగించి హారతులు ఇచ్చారు. అర్చకులు కాలభైరవ స్తోత్రం, అష్టోత్తర శత నామావళి నిర్వహించారు.

రామకృష్ణ నగర్‌లోని సమస్యలను పరిష్కరించాలి



రామకృష్ణ నగర్‌లో పర్యటిస్తున్న ఆర్‌సీపీ నాయకులు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: రామకృష్ణ నగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని రామకృష్ణ నగర్లో ఆర్‌సీపీ నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్ వచ్చిన కొత్తలో కొన్ని రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేశారని, ఆ తరువాత ఏ ఒక్క రోడ్డు, ఏ ఒక్క కాలువ ఏర్పాటు చేయలేదన్నారు. రామకృష్ణ నగర్, బీడీ కాలనీ చుట్టుపక్కల కొంతమంది స్థలాలు కబ్జా చేసి ఆక్రమించుకొన్నారన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి షేక్ మక్బుల్ బాష, కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాద్, చాపల సుబ్బరాయుడు, లక్ష్మీదేవి, విజయ్, కాలనీ కార్యదర్శి చిన్నోడు పాల్గొన్నారు.

డయేరియా రాకుండా ముందస్తు చర్యలు

ప్రొద్దుటూరు క్రైం : డయేరియా రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. స్థానిక సంజీవనగర్‌లో డయేరియా క్యాంపెయిన్, సీజన్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ జరుగుతుందన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలను గుర్తించి డయేరియా ఉంటే ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని చెప్పారు. పిల్లల్లో డయేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, డాక్టర్ దినేష్, అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంకటేశ్వర్లు, శోభారాణి, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన



డీఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సంఘ నాయకులు

కడప ఎడ్యుకేషన్: జిల్లావ్యాప్తంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీఆర్‌ఎస్‌వైఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ విషయమై శనివారం విద్యార్థులతో కలిసి డీఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పలు కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తమ పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారన్నారు. వీటితోపాటు యూనిఫాం, బెల్ట్, షూలను కూడా అధిక రేట్లతో అమ్ముతున్నారని ఆరోపించారు. అనంతరం డీఈఓ మర్రెడ్డి అనురాధకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమీర్, చరణ్, వినోద్, వేంకటేసు, సాయి, చందులతోపాటు పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు సుంకరి రవి, కె. తిరుపాల్ కోరారు. శనివారం వారు కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాసాపేట రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, చనిపోయిన కార్మికుల కుటుంబాల్లో కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఇంకా పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. ఆమె స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీధర్ బాబు, ఐ. ప్రకాష్, సుంకర కిరణ్, నాగరాజు, రమేష్, నాయక్, ఎస్. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వీసీ, రిజిస్ట్రార్‌లకు ఘన సత్కారం



వీసీ ఆచార్య చింతా సుధాకర్‌ను సన్మానిస్తున్న అధ్యాపకులు



రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్యను సన్మానిస్తున్న అధ్యాపక సంఘం ప్రతినిధులు

వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్యలను వైవీయూ అధ్యాపక సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. శనివారం పదవులకు రాజీనామా చేసిన వీరిరువురు విశ్వవిద్యాలయం అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆచార్యులు ఏజీ దాము, పుత్తా పద్మా, ఎన్. ఈశ్వరరెడ్డి, వై. సుబ్బరాయుడు, ఎ. మధుసూధన్‌రెడ్డి, ఎస్.సి. గంగిరెడ్డి, కె.ఎస్.వి. కృష్ణారావు, సహ ఆచార్యులు డా. సుబ్రమణ్యంశర్మ, లక్ష్మీప్రసాద్, సుబ్బారెడ్డి, లాజర్, లలిత, అనుప్రసన్న, వెంకట్రాముడు, సుభోష్‌చంద్ర, వసుగోవర్ధన్‌రెడ్డి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కీళ్ల మార్పిడి సదస్సుకు
డాక్టర్ జహంగీర్



అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న డాక్టర్ జహంగీర్‌బాష

కడప రూరల్ : కడప నగరానికి చెందిన ఆర్థోపెడిక్ వైద్యులు జహంగీర్‌బాష స్పెయిన్‌లో నిర్వహించిన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఏఓ ఫౌండేషన్ వారు నిర్వహించిన కాంప్లెక్స్ మోకాలి, తుంటికీళ్ల మార్పిడి అంతర్జాతీయ సదస్సుకు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుండి అతి కొద్దిమందిలో ఒకరిగా ఈయనకు ఆహ్వానం లభించింది. ఈ సదస్సులో రొబోటిక్ టెక్నిక్స్‌లో ప్రావీణ్యం గురించి అంతర్జాతీయ వైద్య నిపుణులు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ మెలకువలను తెలుసుకుని డాక్టర్ జహంగీర్‌బాష స్వదేశానికి వస్తున్న సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

సాయిబాబా మందిరంలో పూజలు



సాయిబాబా మందిరంలో విశేషంగా పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కడప అర్బన్: కడప నగరంలోని నబీకోటలో వెలసిన శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో శనివారం రజత మహోత్సవాల వేడుక ఘనంగా ప్రారంభమైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు గణపతి పూజ, గంగపూజ, కలశస్థాపనం, వాస్తు శాంతి, మహా మంగళ హారతి పూజలను విశేషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తాదులు విశేషంగా పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆదివారం కూడా పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాదం అందజేస్తారు.

వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గుర్తించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రతి ఒక్కరూ వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను గుర్తించాలని హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్న లత సూచించారు. శనివారం కడప నగరం నాగరాజుపేట అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ ఏరియాలోని పాత రిమ్స్‌లో వ్యాధినిరోధక టీకాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రసన్నలత మాట్లాడుతూ తల్లులు, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి రెండు సంవత్సరాలలోపు చంటి బిడ్డలకు డ్యూ డేట్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హోమియో ట్రైనింగ్ వైద్యులు డాక్టర్ అనూష, రవి శంకర్ స్నేహా, గ్రీష్మ, శ్వేత, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి రూట నాయకుల వినతి

కడప ఎడ్యుకేషన్: జిల్లావ్యాప్తంగా ఉన్న ఉర్దూ పాఠశాలల సమస్యలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇర్షాద్, ప్రధాన కార్యదర్శి జాకీర్ హుస్సేన్‌లు కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డిని, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డిలను కోరారు. ఈ విషయమై శనివారం కడపలో వారిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను అందించాలన్నారు. ఉర్దూ ఉపాధ్యాయుల అన్ని పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూట నాయకులు అబ్దుల్ హకీమ్, సిరాజుద్దీన్, అఫ్జల్‌బాష, మహమ్మద్ అయుబ్, ఫక్రుద్దీన్, ఖాజామైనుద్దీన్, షాబుద్దీన్, జుబేర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష కుంభకోణంపై మౌనం వీడాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: నీట్ పరీక్ష కుంభకోణంపై సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మాజీ సీఎం వైఎస్ జగన్ మౌనం వీడనాడాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఇందిరాభవన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీట్ పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీలు, అవినీతి, అక్రమాలకు, కుంభకోణంకు పాల్పడిన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన టీడీపీ, జనసేన, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు రాజకీయ మౌనం వీడాలన్నారు. ఈ సమావేశంలో ఓబీసీ జిల్లా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ చిన్న కుళ్లాయప్ప, డీసీసీ ఉపాధ్యక్షుడు , మాజీ కార్పొరేటర్ రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ నేత రఫీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.